# భవితవ్యం.. నిక్షిప్తం..

## ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో సజావుగా పోలింగ్

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో గురువారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కాగానే ఓటర్లు పోలింగ్ స్టేషన్లకు బారులుదీరారు. పోలింగ్ సమయం ముగిసే సమయానికి కూడా ఓటర్లు క్యూలో బారులుదీరారు. దివ్యాంగులు, మహిళల కోసం ప్రతి నియోజకవర్గంలోనూ మాడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వృద్ధులు, దివ్యాంగులను వీల్ చైర్లలో సిబ్బంది తీసుకెళ్లి ఓటు వేయించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ నీటి వసతి, వైద్య సదుపాయాలను అందుబాటులో ఉంచారు. గ్రామీణ ప్రాంతాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. రంగారెడ్డి జిల్లాలోని 3,453 కేంద్రాల్లో.. వికారాబాద్ జిల్లాలోని 1133 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. కాగా రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం.. వికారాబాద్ జిల్లాలోని కొడంగల్, వికారాబాద్ నియోజకవర్గాల్లో ఒకట్రెండు చెదురుమదురు ఘటనలు మినహా మిగతా అన్ని చోట్ల ప్రశాంతమే.

- న్యూస్‌నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ



తాండూరు : ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని కేంద్రంలో ఓటు వేసిన మంత్రి మహేందర్‌రెడ్డి, వికారాబాద్ జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి



తాండూరు: ఇందర్‌చెడ్‌లో ఓటు హక్కును వినియోగించుకున్న తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, భార్య ఆర్తిరెడ్డి, తల్లి ప్రమోదిని



పరిగి– ఓటు వేసి సిరా గుర్తును చూపుతున్న పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి దంపతులు



కొడంగల్‌లో ఓటు వేసేందుకు క్యూలో నిలుచున్న ఓటర్లు



మొయినాబాద్ : ఎన్కేపల్లిలో ఓటు హక్కు వినియోగించుకున్న చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి దంపతులు



ఓటు హక్కు వినియోగించుకున్న రంగారెడ్డి కలెక్టర్ భారతి



కోస్గి : మీర్జాపూర్‌లో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేసిన కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్తున్న వృద్ధులు



పామెన గ్రామంలో ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖ నటుడు బిత్తిరి సత్తి(కావలి రవికుమార్)









చేవెళ్ల రూరల్ : కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామం కౌకుంట్లలో ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి



వికారాబాద్ : ఓటు హక్కు వినియోగించుకున్న వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్ కుటుంబ సభ్యులు



నవాబుపేట: స్వగ్రామం చించల్‌పేటలో తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య



ఓటు హక్కు వినియోగించుకుంటున్న వికారాబాద్ కలెక్టర్ నారాయణరెడ్డి





ఓటు హక్కును వినియోగించుకుని మీడియాతో మాట్లాడుతున్న వికారాబాద్ ఎస్పీ కోటిరెడ్డి



తాండూరు: ఉర్దూ మీడియం స్కూల్లో ఓటేసిన రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద్‌పటేల్



తొలిసారి ఓటు హక్కును వినియోగించుకున్న యువతి



మంచాల మండలంలోని బోడకొండ గ్రామంలో ఉన్న పోలింగ్ బూత్ వద్ద బారులుదీరిన ప్రజలు